

## గ్రామాభివృద్దే లక్ష్యం సర్పంచ్ దేవి నాయక్

**విశ్వంభర, మహేశ్వరం :** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీ లో బుధవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ , గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెరువు కట్టమీద ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి , అలాగే గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. గ్రామంలో వీధిలైట్లు వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమస్యలను వెంబడే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్. సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్. వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్. సబితా రవికుమార్. సుజాత భాస్కర్ నాయక్. వాలి గోపాల్ నాయక్. సీనియర్ నాయకులు కృష్ణ నాయక్. మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్. అశోక్ గౌడ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## హరీశ్‌రావు కడిగిన ముత్యం



**విశ్వంభర, సిద్దిపేట:** హరీశ్‌రావుపై ఎన్ని కుట్రలు పన్నినా కడిగిన ఆణిముత్యంలా బయటకొస్తాడని బీఆర?స్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. తల తోకలేని ప్రశ్నలతో ప్రశ్నించే గొంతుకను ఆపలేరని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆరస్ నాయకులతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ , గతంలో సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా ఇంకా బుద్ధి రాలేదన్నారు. హరీశ్?రావును విచారణ పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా బీఆర?స్ భయపడదని చెప్పారు. సంక్రాంతి పండుగకు ఆంధ్ర వాళ్లకు ఉచిత టోల్?గేట్ ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజలకు బస్ టికెట్?ను పెంచిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువన గిరి జిల్లా, రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా మార్కండేయ గుడిలో ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ , నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కుల దైవమైన భక్త మార్కండేయను భక్తిశ్రద్ధలతో కొలిచి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, మాజీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ పున్న వెంకటేశం, వార్డు సభ్యులు జెల్ల సూర్య కళ, శ్రీనాథం, సంఘశెట్టి మహేష్, నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాపోలు విశ్వనాథం, పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాసు, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మి నర్సు, బడుగు రమేష్, పున్నవెంకటేశం, మిర్యాల భాస్కర్, భారత మృత్యుంజయ, సాయిని శేఖర్, రాపోలు లక్ష్మమ్మ సత్తయ్య, జెల్లా లక్ష్మీనారాయణ, రాపోలు రమేష్, కొంగరి వెంకటేశం, రాపోలు శ్రీశైలం, పున్న పిచ్చయ్య, గ్రామ ప్రముఖులు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన




**విశ్వంభర, సిద్దిపేట:** రూరల్ మండలం చింతమడక పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఫైనాన్షియల్ లిటరసీపై విద్యార్థులు, గ్రామస్తులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో స్టేట్ డైరెక్టర్ జమ్మా నాయక్ పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, ఏటీఎం, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నుంచి రక్షణ అంశాల గురించి వివరించారు. డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తలు, భద్రతా చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక చైతన్యం పెరిగిందని, వారి భవిష్యత్? జీవితాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి అవగాహన సదస్సులు గ్రామీణ విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ లతా శంకర్, గ్రామ వైద్యాధికారులు, అంగన్?వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బస్ భవన్ వద్ద ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల నిరసన

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సారథ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద ఉన్న బస్ భవన్?ను విశ్రాంత ఉద్యోగులు ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో లక్ష్మయ్యతో పాటు వి. మధుసూదన్, సత్యనారాయణ, కిషన్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రయోజనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్పీఎస్--2017 ఏరియర్స్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్?క్యాష్?మెంట్, డిఫరెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, హయ్యర్ పెన్షన్ మంజూరు చేయడంతో పాటు ఈపీఎస్ కింద తిరస్కరించిన దరఖాస్తులను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈపీఎఫ? ద్వారా తిరస్కరించిన హయ్యర్ పెన్షన్ అప్లికేషన్లను పునఃపరిశీలించి అందరికీ అధిక పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ అకౌంట్స్ ఆఫీసర్ రాజమహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫోన్ చేస్తే ఇంటికే పోలీస్

- బాధితుల ఇంటివద్ద నుండే ఎఫ్.ఐ.ఆర్ నమోదు.
- బాధితులు పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.
- మహిళా పిర్యాదులపై వెంటనే బాధితుల వద్దకు మహిళా పోలీస్ సిబ్బంది వస్తారు
- రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నూతన కార్యాచరణను జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తాం.
- ఈ రకమైన పోలీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.
- ఎస్పీ కె.నరసింహ ఐపిఎస్



**విశ్వంభర,సూర్యాపేట:** ఫోన్ చేస్తే ఇంటికే పోలీసులు వచ్చి పిర్యాదులు స్వీకరించి కేసులు నందు చేసి భరోసా కల్పించడం కోసం సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుంది, పోలీస్ స్టేషన్ కు రాలేని ప్రత్యేక పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న బాధితుల నుండి సమాచారం అందుకున్న వెంటనే బాధితుల వద్దకు వెళ్ళి పిర్యాదు స్వీకరించి అక్కడి నుండే కేసు నమోదు చేసి బరోసా కల్పించాలని, పోలీసు సేవల్లో పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అమలులోకి తెచ్చిన నూతన ప్రణాళిక కార్యాచరణను రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పి నరసింహ తెలిపినారు. ఈ ప్రణాళిక ప్రకారం ముఖ్యంగా శారీరక దాడులు గురైయ్యే వారికి, ఎస్సి ఎస్టీ వర్గాల ప్రజలకు, బాలలకు, ర్యాగింగ్ కు గురయ్యే విద్యార్థులకు, వేధింపులకు గురయ్యే మహిళలకు, బాలలకు ఎంతో సహాయపడనుంది అన్నారు. దీని ప్రకారం అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బందికి, అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన సేవలు అందించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది అన్నారు, ఇకపై పోలీస్ స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితులు తమ ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం కల్పిస్తోంది, ఈ ప్రణాళిక మేరకు పోలీస్ స్టేషన్?కు రాలేని పరిస్థితుల్లో ఉన్నవారి ఇంటికే పోలీసులు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తానని తెలిపినారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు లేదా భద్రతా కారణాల వల్ల బయటకు రాలేని బాధితులకు ఈరకమైన సేవలు ఉపయోగపడతాయని అన్నారు. ఫోన్ కాల్?, ఆన్?లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత పోలీస్ సిబ్బంది బాధితుల నివాసానికి చేరుకుని ఫిర్యాదు నమోదు చేస్తామని తెలిపినారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదుల నమోదు ప్రక్రియ మరింత వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా శారీరక దాడులు, అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్ నిరోధక చట్టం, మైనర్ వేదింపులు, గృహహింస వంటి కేసుల్లో బాధితులకు ఇది ఎంతో సహాయపడనుంది అన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానం



**విశ్వంభర,సంస్థాన్ నారాయణపురం:** తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపురం మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. విద్యార్థులలో సామాజిక శాస్త్రంపై ఆసక్తిని, నైపుణ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీని ఏర్పాటు చేశారు.ఈ ప్రతిభా పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రథమ బహుమతి కె. ధనుష్క పుట్టపాక,ద్వితీయ బహుమతి డి. శివతేజ,జి. అక్షిత మోడల్ స్కూల్, నారాయణపురం తృతీయ బహుమతి:ఏ. భవిత జెడ్పిహెచ?స్ బాయ్స్, నారాయణపురంవిజేతలకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ అనిల్ కుమార్, సోషల్ స్టడీస్ ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. యాదగిరి, మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను మండల విద్యాధికారి గోలి శ్రీను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఇటువంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఇనాయత్ అలీ బాక్రీ



**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలో అనధికార ఇతర జిల్లాల ఆటోలపై ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్లను ప్రారంభించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ప్రతి ఏడాది 12వేల చొప్పున 36వేలను వెంటనే ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసి న్యాయం చేయాలని ఇన్ఫార్మల్ లేబర్ వెల్ఫేర్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడ మాజీ సెట్విన్ చైర్మన్ ఇనాయత్ అలీ బాక్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాదు ఇందిరాపార్కు ధర్నా చౌక్ ఇన్ఫార్మల్ లేబర్ వర్కర్స్ ఫెడరేషన్ డ్రైవర్ బంద్ అసోసియేషన్ ఛలో ఇందిరాపార్కు కార్యక్రమంలో భాగంగా వందలాది మంది ఆటో కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇనాయత్ అలీ బాక్రీ మాట్లాడుతూ... వాణిజ్య ప్రయోజనాల కోసం వైట్ నెంబర్ బోర్డు వాహనాలను ఉపయోగించే యాప్ ఆధారిత అగ్రిగేటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయోజనాలు ట్రాఫిక్ రద్దీకి దోహదపడే అక్రమ వాహన కార్యకలాపాలను వెంటనే నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీ పే మధ్య సమన్వయం ద్వారా చట్టబద్ధమైన నగర పరిమిట్ హోల్డర్ల హక్కులను రక్షించాలని అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ వేదింపులు అక్రమ వాహనాల స్వాధీనం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రజా ప్రదేశాలలో నియమించబడిన పికప్ డ్రాప్ పాయింట్లను గుర్తించాలని అన్నారు. జీవనోపాధి కోసం వృత్తిపై ఆధారపడిన వేలాది మంది ఆటో డ్రైవర్లకు చట్టపరమైన సమ్మతి, సామాజకి న్యాయం ఉండేలా వ్యవప ారించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించుకునేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఆటో డ్రైవర్ల ధర్నాలో హైదరాబాద్ అధ్యక్షుడు అక్రమ్ఖన్, సైబరాబాద్ అధ్యక్షుడు షేక్ మాజిద్, ఫ్యూచర్ సిటీ అధ్యక్షుడు ఉస్మాన్ బిన్ ఆవాలే,రాచకొండ అధ్యక్షుడు జి. మల్లేష్, యూనియన్ నాయకులు మహ్మద్ ఖాజా, అబ్దుల్ రహీం, మహ్మద్ షకీల్, మహ్మద్ ఖరీముద్దీన్, మహ్మద్ గౌస్, షేక్ మౌలానా, సైలాని, షేక్ అజహర్, మహ్మద్ ఇమ్రాన్ తోపాటు వందలాది మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఐద్వా మహాసభల సాంగ్ ఆవిష్కరణ




**విశ్వంభర, బాగ్ లింగంపల్లి :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా రూపొందించిన వీడియో సాంగ్?ను ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ బుధవారం బాగ్ లింగంపల్లి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే మహాసభల ప్రచారానికి ఈ వీడియో ఎంతో ఉపయుక్తమన్నారు. మహిళా యోధుల పోరాటాలను కళ్లకు కట్టినట్టుగా చూపించిందని ప్రశంసించారు.ఈ పాటకు రేలారే ప్రసాద్ రచన--గానం చేయగా, అఖిలేష్ గోగు సంగీతం అందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డీమార్ట్ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన..

### పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య

**విశ్వంభర,సూర్యాపేట:** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీసులు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డి మార్ట్ ఉద్యోగులకు, ఆటో డ్రైవర్లకు, ట్యాక్సి వాహనదారులకు రోడ్డు భద్రత, నియమనిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ విధుల నిర్వహణ కోసం వచ్చే సిబ్బంది జాగ్రత్తగా గమ్యానికి చేరుకోవాలని రోడ్డు దాటే క్రమంలో నియమ నిబంధనలు పాటించాలని కోరారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని అండ కోల్పోతుందని గుర్తు చేశారు. రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తామని వేగంగా వాహనాలు నడపమని హెల్మెట్ ధరిస్తామని పౌరుల బాధ్యతగా ఉంటామని ఉద్యోగులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస?లు సాయిరాం, శివతేజ, మహేందర్, మహిళా ఎస్సై నీలిమ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి

**విశ్వంభర, ముషీరాబాదు :** ముషీరాబాదు నియోజకవర్గం పద్మశాలి కాలనీలోని శ్రీ సంజీవ్ హనుమాన్ దేవాలయంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు బింగి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాదు ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్?ఎస్ రాష్ట్ర యూత్ లీడర్ ముఠా జై సింహ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వలకటి రాజకుమార్, బింగి సుదర్శన్, భోళాకపూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్, మచ్చ కుర్తి ప్రభాకర్, పద్మశాలి ప్రజా సంఘం అధ్యక్షుడు తలకొక్కుల సంజీవ్, పున్న సత్యనారాయణ, ఎయిర్?టెల్ రాజు, బొట్టు శీను, వనమాల శంకర్, ఉమాకాంత్, పబ్బా కృష్ణ, శంకర్ గౌడ్, కృష్ణ, ఎల్లేష్, శ్రీ సంజీవ్ హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్సార్ మెటీరియల్ పంపిణీ





**విశ్వంబర , మహబూబాబాద్:** మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎస్సార్ కాలేజ్ తరఫున పదవ తరగతి మెటీరియల్ లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా పంపిణీ చేసిన ఎస?ర్ కాలేజీ ఉద్యోగి హనుమాన్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ, పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అందబు విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. తల్లిదండ్రులకు మీకు విద్యను నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ పదవ తరగతి మెటీరియల్ ను పిల్లలకు పంపిణీ చేసినందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె . గిరిజ ఎస్సార్ కాలేజ్ విద్యాసంస్థలకి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు , అధ్యాపక బృందం పాల్గొన్నారు .

## బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



**విశ్వంభర, అంబర్ పేట :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బీఆర్?ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను ఆ పార్టీ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగారావు, సింగజోగి శ్రీనివాస్, నజయ్ ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, ధరమ్, శ్రీనివాస్ గుప్త, సురేష్, అతిక్ తదితరులు పాల్గొన్నారు.